RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా అర్బ్ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి185 పేజీలు 04 శనివారం20 డిసెంబర్2025






## సొసైటీ పాలక వర్గాలు రద్దు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఛైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది.తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. చెప్పింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది.

ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది.

## దమ్ముంటే 10 మందితో రాజీనామా చేయించు...

**మన సాక్షి గొంతుక డెస్క్** పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వెంట ఉన్నారని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి దమ్ముంటే.. నైతికత కలిగి ఉంటే బీఆర్ఎస్ నుంచి అక్రమంగా చేర్చుకున్న పది మంది ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామా చేయించి.. ఎన్నికలకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు.ప్రజలు ఎవరి వైపు ఉన్నారో తేలాలంటే తన సవాల్ స్వీకరించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చడంలో సిద్ధహస్తుడని విమర్శించారు.హైదరాబాద్ ప్రెస్ మీట్లో రేవంత్ రెడ్డి మొదట కాంగ్రెస్ 66 శాతం గెలిచిందని, ఇది ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదమని గొప్పలు చెప్పారు. కానీ, సరిగ్గా ఐదు నిమిషాలకే మాట మార్చి.. ఇవి స్థానిక అంశాలపై జరిగిన ఎన్నికలని, ప్రభుత్వానికి సంబంధం లేదని తప్పించుకున్నారన్నారు.

## అంగన్‌వాడీలకు 5జీ ఫోన్లు


మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్లో అంగన్‌వాడీ కార్యకర్త లకు శుక్రవారం 5జీ సెల్‌ఫోన్లను అందజే శారు.మొత్తం 13 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని మూడు వేల మంది అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు శాసనస భ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. అంగన్ వాడీ కేంద్రాల్లో సేవలను మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పలురకాల యాప్‌ల ద్వారా కార్యకర్తల నుంచి సమాచారం తీసుకుంటోంది. ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ల ద్వారా ప్రతి కార్యకర్త నిత్యం కేంద్రంలోని పిల్లల వివరాలు, పౌష్టికాహారం పంపిణీ, ఇతర సర్వేలను ప్రభుత్వానికి యాప్‌ల ద్వారా పంపించాల్సి ఉంది.

## సోషల్ మీడియాలో మోడీదే హవా



మన సాక్షి గొంతుక డెస్క్ గడిచిన 30 రోజుల్లో భారత దేశంలో సోషల్ మీడియా వినియోగదారుల వ్యవహారాలను ఎక్స్ వివరించింది. వీరిలో ప్రధాని మోడీ ముందు వరుసలో ఉన్నారని తెలిపింది. 10 పోస్టుల్లో 8 పోస్టులు.. ఆయన చేసినవే ముందు వరుసలో నిలిచాయని.. మిలియన్ల మంది వీక్షకులు లైకులు కొట్టారని.. ఫార్వార్డ్ చేశారని కామెంట్లు కుమ్మరించారని తెలిపింది. ఈ పోస్టుల్లో ఫారిన్ టూర్స్ సహా.. సర్కారు కార్యక్రమాలు కూడా ఉన్నాయని.. పలు పథకాలకు సంబంధించి.. పలువురు వ్యక్తులకు సంబంధించిన పోస్టులు కూడా ప్రధాని చేసినట్టు ఎక్స్ వెల్లడించింది. భారీ సంఖ్యలో లైకులు సాధించిన 10 ట్వీట్లలో 8 ట్వీట్లు ప్రధానివే ఉన్నాయని.. తెలిపింది.

## అమరజీవి జలధార ప్రాజెక్ట్ ప్రారంభం




మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు పేరు చిరస్థాయిగా గుర్తుంచే విధంగా కొత్త మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ను చేపట్టింది.ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం 'అమరజీవి జలధార' అనే ప్రత్యేక నామకరణం చేసింది.

## బదులుకు -ఘాటైన బదులు ఉంటుంది



మన సాక్షి గొంతుక డెస్క్ రాజమండ్రిలో పర్యటించిన లోకేష్.. స్థానిక పార్టీ కేడర్‌తో భేటీ అయ్యారు. ఈ సందరరేగా పలువురు వైసీపీ హయాంలో పడిన ఇబ్బందులను.. అవమానాలను ఆయన ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ సందరరేగా లోకేష్ మాట్లాడుతూ.. అన్నీ నాకు బాగానే గుర్తున్నాయని తెలిపారు. బదులుకు-బదులు ఘాటుగా ఉంటుందన్నారు.అయితే.. ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసునని, కొంత సంయమనం పాటించాలని లోకేష్ సూచించారు.

# అయోధ్య పురం నిరుద్యోగుల పోరాటానికి దళిత హక్కుల పోరాట సమితి మద్దతు



**మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీనాగేందర్):**డిసెంబర్ కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామం ప్రజలు,రైతులు నిరుద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా,హన్మకొండ జిల్లాలు సంపూర? మద్దతు తెలుపుతున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా,హన్మకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శిలు సంఘీ ఎలేందర్,రోంటాల దేవా తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామంలో శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారి భూములకు శిస్తు కడుతూ దున్నుకొని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న అయోధ్య పురం గ్రామా రైతులకు రైతు కూలీలకు నిరుద్యోగులకు యువకులకు వెంటనే ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పిస్తూ తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పష్టమైన ప్రకటన చేయాలని దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది అన్నారు.ముఖ్యంగా అయోధ్య పురం గ్రామంలో శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారి భూములను ఆ గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఆ భూములకు శిస్తు కడుతూ దున్నుకొని సాగు చేసుకుంటున్నా భూములను కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు 160 ఎకరాల భూములను రైల్వే ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకోవడం జరిగినది.ఆ సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు నిరుద్యోగులకు యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి భూములను తీసుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే ఉన్నతాధికారులు వెంటనే ఆ గ్రామ ప్రజలకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాది కల్పిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చెస్తు రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయపోరాటానికి మద్దతుగా ఈనెల 21న అయోధ్య పురం గ్రామంలో జరిగే రౌండ్ సమావేశాన్ని జయప్రదం చేయడానికి అన్ని దళిత ప్రజా ఉద్యమాలు రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు భాగస్వాములై ఆ గ్రామ ప్రజలకు అండగా ఉద్యమాన్ని ఉద ృతం చేయాలని పిలుపునిచ్చారు.

# బీసీ నేతలకు జన్మనిచ్చిన బొడ్డు లింగమ్మ ధన్యురాలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 19 హైదరాబాద్** బొడ్డు వెంకటేశ్వర్లు బొడ్డు నాగభూషణం లాంటి ఇద్దరు బీసీ నేతలకు జన్మనిచ్చిన ధన్యురాలు బొడ్డు లింగమ్మ అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో జరిగిన బొడ్డు లింగమ్మ సంతాప సభకు హాజరైన ఆయన ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.....బొడ్డు వెంకటేశ్వర్లు బొడ్డు నాగభూషణం బీసీ ఉద్యమం కొరకు ఎంతో క ృషి చేస్తున్నారని తన కుమారులను ఎంతో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దిన లింగమ్మ గ్రామంలో అందరికీ చేదోడు వాదోడుగా ఉండేదని పేద కుటుంబంలో పుట్టినప్పటికీ తన కుమారులకు విద్యాబుద్ధులు నేర్పించి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని హిత బోధ చేసేవారని వారు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నారని ఆయన తెలిపారు. సంతాప కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను నల్లగొండ జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యుడు ఎం.డి సయీద్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు వలపట్ల వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పేదలకు ఇవ్వాలి



**మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):**కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయిన అర్హులైన పేదలకు ఇవ్వకపోవడం సిగ్గుచేటని తక్షణమే పేదలకు పంచాలని లేకపోతే అర్హులైన పేదలకు పంచుతామని ఎంపీసీఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు.ఈరోజు ఎం సి పి ఐ(యు)వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నగర నాయకత్వ ప్రతినిధి బ ృందం దూపకుంట పరిధిలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను సందర్శించి నిర్మాణ స్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ...వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిలువ నీడలేని పేదల కోసం అన్ని సౌకర్యాలతో రెండు పడకల ఇండ్లను నిర్మించి ఇస్తామని ఎంతో ప్రచార ఆరాటం చేసిన గత ప్రభుత్వం కాలయాపన చేసి పేదలకు ఇవ్వకుండానే అధికారం కోల్పోయిందని కానీ గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కొండా సురేఖ ప్రస్తుత మంత్రిగా ఉన్నారని అయినా దూపకుంటలో పూర్తయిన ఇండ్లను పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వరంగల్ నగర పరిధిలో దూపకుంటలో సుమారు 2400 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి పూనుకుంటే సగం మాత్రమే పూర్తికాగా మిగతావి అసంపూర్తిగా మిగిలిపోయి అసాంఘిక కార్యకలాపాలకు విలయంగా మారాయని పలు సందరాల్లో పూర్తయిన ఇండ్లను పంపిణీ చేయాలని అధికారుల యంత్రాంగానికి విన్నవించుకున్న ఫలితం శూన్యమన్నారు.అలాగే లక్ష్మీ టౌన్ షిప్ లో 210,తిమ్మాపూర్ లో 456 నిర్మించి ఉన్నప్పటికీ నేటికీ పంపిణీ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు.వెంటనే పంపిణీ చేయకపోతే అర్హులైన పేదలందరిని సమీకరించి ఎం సి పి ఐ(యు)ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని హెచ్చరించారు.అలాగే ఇండ్ల నిర్మాణంలో నాసిరకం పనులతో పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా నిలిపివేసిన పనులపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు సమగ్ర పరిశీలన జరిపి సంబంధిత కాంట్రాక్టర్ అధికారులపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు విన్నవించాలని డిమాండ్ చేశారు.ఈనెల 20న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి వినతి పత్రం ఇవ్వనున్నట్లు ఎం సి పి ఐ(యు)నగర కార్యదర్శి మాలోత్ సాగర్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి నగర నాయకులు ఎగ్గని మల్లికార్జున్,మాలోత్ ప్రత్యూష,మాలి ప్రభాకర్,అప్పనపురి నర్సయ్య,మహమ్మద్ మెహబూబ్ పాషా,పరిమళ గోవర్ధన్ రాజు,తాటికాయల రత్నం,చుక్క ప్రశాంత్,నలివెల రవి,రామస్వామి,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటిన బి ఎస్ పి..





**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 19 హైదరాబాద్** హనుమకొండ జిల్లా నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలో జరిగిన మూడో విడత స్థానిక ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ ఒక ఒక సర్పంచ్ అభ్యర్థి 3 వార్డులను పోటీలో నిలువగా 2 వార్డులను బీఎస్పీ ఏకధాటిగా గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్ ఛార్జ్ శనిగరపు రాజు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీని ఆదరించి రెండు వార్డులను గెలిపించిన నార్లాపూర్ గ్రామ ప్రజలకు ఈ గెలుపుకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి యువకులకు పార్టీ నాయకులకు పేరుపేరునా ఆయన పాదాభివందనాలు తెలియజేశారు. అలాగే ఒక రెండు వార్డులే కాదు రానున్న రోజుల్లో నార్లాపూర్ గ్రామంలో గ్రామం మొత్తం ఏ సమస్యలున్న బహుజన సమాజ్ పార్టీ వార్డు మెంబర్లు ఆ సమస్యలపై పోరాటం చేసి గ్రామాన్ని అభివ ృద్ధి వైపు తీసుకెళ్లడంలో పూర్తి సాయి శక్తులను కూడగట్టుకొని పనిచేసే విధంగా నార్లాపూర్ బీఎస్పీ వార్డు మెంబర్లను ప్రోత్సహిస్తామని శనిగరపు రాజు తెలిపారు.వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన 8వ వార్డు మెంబర్ శనిగరపు రాహుల్ మరియు 9వ వార్డు మెంబర్ శనిగరపు రజనీకాంత్ ఇద్దరు కూడా గెలుపుకు సహకరించిన నార్లాపూర్ గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలిపి గ్రామాన్ని అభివ ృద్ధి వైపు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# భట్టి విక్రమార్క ని విమర్శించే స్థాయి నీది కాదు



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లుభట్టి విక్రమార్క వారి సతీమణి మల్లు నందిని విక్రమార్కని విమర్శించే స్థాయి నిది కాదు కమలరాజ్,నువ్వు ఒక మాజీ జడ్పీ చైర్మన్ అని మర్చిపోయినట్టున్నావ్.నైతిక విలువల గురించి అసలు నీకు ఏమి తెలుసు లోపల కౌంటింగ్ జరుగుతుంటే మీ ఏజెంట్లు,మీ అభ్యర్థి ఏం చేస్తున్నారు. కౌంటింగ్ జరిగేది చిన్న హాల్ పోలింగ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,కౌంటింగ్ ఏజెంట్లు అభ్యర్థులు అందరూ ఉన్నారు కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంటే మీ ఏజెంట్లు ఏం చేస్తున్నారు. లోన ఏం జరిగిందో మీ కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు తెలియదా కౌంటింగ్ జరుగుతుంటేనే ఫలితాలు రాకముందే మీ పార్టీ వారు గెలిచామని సంబరాలు చేసుకొని తీరా ఓడిపోయాక దానిని సరిదిద్దడం కోసం భట్టి విక్రమార్క మీద మల్లు నందిని విక్రమార్క మీద అబాండాలు వేస్తున్నావు. రాష్ట్రంలో రీకౌంటింగ్ లో ఒకటి రెండు ఓట్లతో గెలుపొందిన ఎంతో మంది సర్పంచి అభ్యర్థులు ఉన్నారు. అందులో మీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు కూడా ఉన్నారు, మరి అక్కడ ఫలితాలు తారుమారు చేయలేదేందుకు ప్రజా ప్రభుత్వంలో ఎన్నికలు పారదర్శకంగా జరగాలని భట్టి విక్రమార్క అనుకుంటున్నారు. ఒక ఎలక్షన్ ఆఫీసర్ కి ఫోన్ చేస్తే రిజల్ట్ మారే పరిస్థితి ఉంటదా అది మీకు తెలియదా,ఆ గ్రామాల్లో ఎవరో చెప్పారని మిడిమిడి జ్ఞానంతో వార్డు మెంబర్ స్థాయికి దిగజారి మీరు ఇలా మాట్లాడటం సరైనది కాదు.మల్లు భట్టి విక్రమార్క ఎలక్షన్ లు నిబద్ధతతో జరగాలని ఏ ఊరిలో గాని ప్రచారం చేయలేదు.టిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా 11,12 శాతం ఫలితాలు వస్తే, మీరు వంగవీడు,చిలుకూరు అని మాట్లాడటం బాధాకరంగా ఉంది.పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసినవన్నీ ఇప్పుడు మీకు గుర్తొస్తున్నట్టుగా ఉన్నాయి. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వంలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్లు మాత్రమే ఉంటారు. ఉపముఖ్యమంత్రి అయినది దీనికే అని మాట్లాడుతున్నారు ఉప ముఖ్యమంత్రి అయింది ఎందుకో ప్రజలను అడగండి. ఇంట్లో కూర్చున్న మీకు ఏం తెలుస్తుంది.ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం రాష్ట్రం మొత్తం1300 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మీ ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులు, సన్నబియ్యం,ఇందిరమ్మ ఇల్లు,పేదలకు ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ప్రజల ఇబ్బందులు గ్రహించి ప్రజా ప్రభుత్వం ఇస్తూ ఉంటే ఇవన్నీ మర్చిపోయి ఫలితాలు తారు మారు చేయటం కోసం భట్టి విక్రమార్క,మల్లు నందిని విక్రమార్క ఫోన్ చేసి మాట్లాడారు అని మీరు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు చే ఎన్నుకోబడిన సర్పంచులు ఎంపీటీసీలు ఎమ్మెల్యేలు మాత్రమే ఉంటారు తప్ప మీ ప్రభుత్వంలో మీ నాయకుడు మెప్పు పొందిన వాళ్లు ఉన్నట్లు ఉండరు ఇది తెలుసుకొని మాట్లాడండి అని అన్నారు.ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పత్తేపరపు సంగయ్య పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలవరపు చక్రి, ఓబుల్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# గాంధీ పేరును దేశప్రజల నుంచి వేరు చేసే కుట్ర



**(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించటం చరిత్రను కాలరాయటమేనని మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జీ కిచెన్నగారి లక్ష్మారెడ్డి.ప్రతిపక్షాలు, ప్రజల అభిప్రాయాలకు విలువ లేకుండా... చట్టసభ సభ్యుల హక్కులను కాలరాస్తూ... బిల్లుకు ఆమోదం తెలపటం బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని కేఎల్ఆర్ అన్నారు.వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) పథకాన్ని బలవంతంగా దేశ ప్రజలు, ఉపాధి హామీ కూలీలపై రుద్దటమేనని కిచ్చెన్న బీజేపీపై మండిపడ్డారు.జాతిపిత పేరును భారతీయుల మనసుల నుంచి వేరు చేసే కుట్రకు ఎన్డీఏ ప్రభుత్వం చేస్తుందని లక్ష్మారెడ్డి విమర్శించారు.గాంధీ కుటుంబంపై మోడీ కక్ష సాధింపు: కేఎల్ఆర్దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంపై బీజేపీ కేంద్ర సర్కార్, మోడీ కక్ష సాధింపునకు నేషనల్ హెరాల్డ్ కేసే నిదర్శనమని కిచ్చెన్న మండిపడ్డారు.సోనియాగాంధీజీ, రాహుల్ గాంధీజీలపై ఈడీ వేసిన ఛార్జిషీట్ ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసిందని... న్యాయస్థానంలో సత్యమే గెలిచిందని లక్ష్మారెడ్డి అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ... రాజ్యాంగ సంస్థలను పావులుగా కేంద్ర సర్కార్ వాడుకుంటుందని కేఎల్ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించిన అందెలా




( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు తమ వార్డు మెంబర్లతో కలిసి మండల అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందరరేగా నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ మరియు పాలకవర్గాన్ని శ్రీరాములు ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు గారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆశీస్సులతో అదే విధంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని చిట్టచివరి వ్యక్తి వరకు చేరేలా కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే సత్తాను కొనసాగించి భారతీయ జనతా పార్టీకి అఖండ మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గానుగుపేట అంజమ్మ, ఆకులమైలారం సర్పంచ్ ఏ నరేష్, బేగంపేట్ సర్పంచ్ జాపాల పూజా హరిబాబు, దాసర్లపల్లి సర్పంచ్ టేకుమట్ల బాలరాజు, ఆకులమైలారం ఉప సర్పంచ్ అచ్చన్న సురేష్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్రైతులు ఎరువుల దుకాణాల వద్ద వేచి ఉండకుండా,సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా సకాలంలో అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న యూరియా బుకింగ్ యాప్ ఈ నెల 20 నుంచి అమల్లోకి రానుందని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ విజయ చంద్ర తెలిపారు



## సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, వార్డ్ సభ్యులను సన్మానించిన- జామా మసీద్ ముస్లింసభ్యులు

రామగుండం పట్టణం. మన సాక్షి పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామంలోని జామా మసీద్ ముస్లిం సోదరులు నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, వార్డు సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా జామ మసీదు సోదరులు వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి మా గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు గెలవడం చాలా ఆనందకరమని అలాగే నూతనంగా ఎన్నికైనటువంటి వారు మా గ్రామ పంచాయతీ ప్రజల సమస్యలు, మా జామ మసీదుకు మా ముస్లిం సోదరులకు సోదరిమణులకు ఏ సమస్య ఉన్న మీరు సమస్యను పరిష్కారం చేయాలని పరిష్కరిస్తారని, ఆశిస్తున్నా మని వారికి తెలియపరుస్తూ నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ఆంగోతు రవి నాయక్, వార్డు సభ్యుడు మాడ అనిల్ రెడ్డి,కోలా సంతోష్ ను శాల్వలతో,పూవుల మాలతో సన్మానించడం జరిగిందని జామా మసీద్ ముస్లిం సభ్యులు తెలిపారు. అనంతరం నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైనటువంటి ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ ఎప్పటికీ మన గ్రామ సమస్యలు ఏమున్నా వెంటనే సమస్యను పరిష్కారం చేస్తానని, మీ మైనార్టీ సోదరి, సోదరీమణులకు జామా మసీదుకు ఏ సమస్య ఉన్న మీ వెంటే ఉంటూ మీ సమస్యను తప్పకుండా పరిష్కారం చేస్తానని సర్పంచ్ ఆంగోతు రవి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం జామా మసీద్ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సర్పంచ్ నవీన్‌ను అభినందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం:మహేశ్వరం మండలంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన మునగపాటి నవీన్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులందరినీ బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శసబితా ఇంద్రారెడ్డి శాలువాలతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.
సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నమస్కారాలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం గ్రామ అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయబోనని, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య, ఆనందం, సుధీర్ గౌడ్, మినాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రైన్ వెనకనుండి డికోనటంతో కింద పడి

## ప్రమాదవశాత్తు మృతి



రామగుండం పట్టణం. మన సాక్షి గొంతు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం లోని ఆడెపు వెంకటేష్ అతని వయసు సుమారు 50 సంవత్సరాలు, అతని భార్య విమల,అతనికి ఇద్దరు కుమార్తెలు వివాహం కాగా వారి అత్తగారింటి వద్ద ఉంటున్నారు.అతను తన సొంత పనుల నిమిత్తం మంచిర్యాలకు వెళ్లి తన స్వగ్రాహం పెద్దంపేటకు వచ్చే క్రమంలో పెద్దంపేట స్టేషన్లో దిగే సమయంలో ట్రైను వెనక నుండి వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించినట్టు వారి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు.దీనికి సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

### మృతుల పార్థివదేహాలకు నివాళులర్పించిన కాంగ్రెస్

## పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర టీచర్స్ కాలనీకి చెందిన మధిర పరిసర ప్రాంత పూర్వ విద్యార్థులకు సుపరిచితులు రిటైర్డ్ టీచర్ మందూరి నారాయణ గురువారం మధ్యాహ్నం అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది మరియు మధిర బంజర కాలనీ తాపీ మేస్త్రి సంపసాల కృష? గారునిన్న సాయంకాలం ఖమ్మం నుంచి వస్తుండగా పాలడుగు వద్ద బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందారు వీరి ఇద్దరి పార్థివదేహాలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ రమణ నాయక్ ఐఎన్టియుసి మధిర మండల అధ్యక్షుడు కోరంపల్లి చంటి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు ఆత్మ కమిటీ డైరెక్టర్ కరా?టి రామారావు మధిర మండల సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీను జిల్లా కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరావు కృషా?పురం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారి 20వ డివిజన్ అధ్యక్షుడు బోల్లెద్దు రాజేంద్ర మధిర మండల కాంగ్రెస్ నాయకులు కోట డేవిడ్ సంపటి శివ ప్రసాద్ శంకర్ శెట్టి శ్రీకాంత్ తోట గోపి సంపసాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డు కొట్టిన మైనారిటీ గురుకుల విద్యార్థిని

### అసియాను మంత్రి కొండా సురేఖ అభినందన



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మహమ్మద్ అసియా ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీలో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న విషయం తెలియడంతో రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తన పర్యటనలో భాగంగా శుక్రవారం సదరు హన్మకొండ మైనారిటీ విద్యా సంస్థకు వెళ్ళి అసియాను అభినందించారు.ఈ సందరరేగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని అసియా మంత్రి సురేఖకు చూపించి వివరాలు తెలిపారు.తమిళనాడులోని చెన్నై అక్టోబర్? 5వ తారీఖున జరిగిన కరాటే పోటీ ప్రదర్శనలో సుమారు మూడు వేల మంది కరాటే ఛాంపియన్లతో 17 మంది సమన్వయకర్తల మధ్య కేవలం 863 మంది మాత్రమే క్వాలిఫై అయినట్టు తెలిపారు.అయితే తెలంగాణకు సంబంధించిన అసియా మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో చదువుతుండటం విశేషమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో మరింత శిఖరాలకు వెళ్లాలని ఆశీర్వదించారు.అందుకోసం ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని మంత్రి సురేఖ ఆమెకు సూచించారు.ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యేలుగం లీలావతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### నూతన డిజిఎం జియాలజిస్టు కు శుభాకాంక్షలు

## తెలిపిన ఏఐటియుసి నాయకులు.



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక..సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఎక్స్ ప్లోరేషన్ డిపార్ట్మెంట్ కు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన డిజిఎం జియాలజిస్టు రమేశ్ కు గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు పూల బోకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఎక్స్ ప్లోరేషన్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న ఏఐటియుసి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులను జియాలజిస్టు రమేశ్ కు పరిచయం చేస్తూ, కార్మికుల కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు ఎం ఎ గౌస్, సయ్యద్ సోహేల్, పొన్నాల వెంకటయ్య, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, డిపార్ట్మెంట్ కార్యదర్శి ఎం సత్యనారాయణ, వెంకటేష్, ఎర్రగొల్ల చేరాలు తదితరులు పాల్గొన్నారు

# శంకర్‌పల్లికి మూడు కొత్త రైళ్లు..

## చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కు మూడు కొత్త రైళ్లు మంజూరయ్యాయని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో మీడియాతో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికుల దృష్ట్యా స్థానిక ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష?వ్ ను కోరగా వెంటనే స్పందించి 17030 ( హైదరాబాద్- విజయపుర), 17664 (రాయచూర్ ఎక్స్ ప్రెస్), 17663 (పరనీ ఎక్స్ ప్రెస్) మూడు రైళ్లను ఆపే విధంగా చర్యలు తీసుకున్నారు. రైతుల సౌకర్యం కొరకు రైలు క్రాసింగ్ దాటడానికి ఇబ్బందులు పడుతున్నందుకుగాను కొండకల్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఫతేపూర్ లో 20 ఫీట్ల వెడల్పుతో అండర్ బ్రిడ్జి, గొల్లగూడ లో ఓవర్ బ్రిడ్జి, ముబారక్ పూర్ లో అండర్ బ్రిడ్జిలు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు, ప్రయాణికులు, మండల, మున్సిపల్ ప్రజలు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపాలిటీ ఆదాయానికి స్థానిక ప్రజా ప్రతినిధులు గండి కొడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం ఆరోపించారు. మున్సిపాల్టీ ఆదాయంతో అనవసరపు దుబారా చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు అసంపూర్తిగా చేసి పూర్తి బిల్లులను తీసుకున్న ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులకు చెల్లుతుందన్నారు. పత్తేపురం వంతెన నుంచి తీగల వాగు వరకు రైన్ వాటర్ పనులు, రైల్వే స్టేషన్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ పనులు పూర్తి చేసినట్లుగా బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. వీటన్నింటికీ ప్రజా క్షేత్రంలో సమాధానం చెప్పాలని, పూర్తి చేసిన అభివృద్ధి పనులు చూపించాలని మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బసగళ్ల రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, అనిశెట్టి సురేష్, పాండురంగం, దండు రామ్మోహన్, విటోబా, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, పండిత్ రావు గౌడ్ ఉన్నారు.

## ఉచిత మహిళా ఆరోగ్య శిబిరం!




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో 'టీటీఏ సేవాడేస్ 2025'లో భాగంగా నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో భారీ ఉచిత మహిళా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 21వ తేదీ ఆదివారం రోజున స్థానిక మోడల్ స్కూల్ వేదికగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారు.దివంగత చింతరెడ్డి చంద్రమ్మ, చింతరెడ్డి జనార్దన్ రెడ్డి గారి జ్ఞాపకార్థం, చింతరెడ్డి కృషా?రెడ్డి – జయలక్ష్మి ప్రాయోజితంతో, చింతరెడ్డి ప్రవీణ్ – ప్రశాంతి సహకారంతో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ శిబిరంలో మహిళలకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు, అత్యంత ఖరీదైన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను కూడా నిపుణులైన వైద్యులచే పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నారు.

అమెరికాలో ఉంటున్నప్పటికీ తమ సొంత ఊరి ప్రజల ఆరోగ్యంపై మక్కువతో చింతరెడ్డి కుటుంబ సభ్యులు ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఉచిత అవకాశాన్ని గుర్రంపోడు మండలంలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు మీడియా సమావేశంలో కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, మహిళలు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా ఈ శిబిరానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన వారికి సన్మానం

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్‌మల్యాల మండలం ముత్యంపేటలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ముత్యంపేట సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన పొనగంటి రమేష్ ను అలాగే 10 వార్డ్ మెంబెర్ గా పోటీ చేసి గెలిచినా పొనగంటి కృష?ంరాజు నూ వీరిని విశ్వబ్రాహ్మణ సంఘ కులస్తులు గురువారం ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు

## మెస్సి పది నిమిషాల ఈవెంట్ కోసం సింగరేణి నిధులు 10 కోట్లు సింగరేణి ఉద్యోగులు ప్రతి సంవత్సరం పండుగలా జరుపుకునే ఆవిరావే దినోత్సవ వేడుకలకు కేవలం ఎనిమిది లక్షలా టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక.మేరకు గోదావరి 8 ఇంక్లైన్ కాలనీలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూసింగరేణి ఉద్యోగులు ఘనంగా జరుపుకునే ఆవిరావే దినోత్సవ వేడుకలకు గతంలో 47 లక్షలు సింగరేణిలోని వివిధ ఏరియాలకు కేటాయిస్తే రేపు జరగబోయే ఆవిరావే దినోత్సవ వేడుకలకు కేవలం ఎనిమిది లక్షలు కేటాయించడం దారుణమన్నారు ఈ చర్య సింగరేణి కార్మికుల ఆత్మగౌరాన్ని దెబ్బతీయటమే అన్నారుమెస్సి ఫుట్బాల్ 10 నిమిషాల ఆట కోసం పది కోట్ల స్పాన్సర్షిప్ చేసిన సింగరేణి యాజమాన్యం రాజు సివిల్ అభయహస్తం పేరిట కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు అదేవిధంగా సి ఎస్ ఆర్ డి ఎం ఎఫ్ టి ఫండ్లను వందల కోట్ల రూపాయలను వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణాలు వీధిలైట్ల పేరుమీద కార్మిక ప్రాంతాల్లో కార్మికుల క్వార్టర్లలో ఖర్చు చేయాల్సిన నిధులను ప్రభుత్వం నేరుగా దుర్వినియోగం చేస్తుందికనీసం కొంతమంది ఉద్యోగులకు ఇచ్చే ఉత్తమ కార్మిక అవార్డులను కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించింది కార్మికులకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఈరోజు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన ప్రశ్నిస్తున్నాంవ్యవహరిస్తున్న పద్ధతిని మార్చుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన హెచ్చరిస్తున్నాం వెంటనే గతంలో లాగా ఏరియాకు మూడు లక్షల చొప్పున సింగరేణి ఆవిరావే దినోత్సవ వేడుకలకు నిధులు కేటాయించి కార్మికులందరూ సంబరంగా జరుపుకునే విధంగా పండగల జరుపుకునే విధంగా చేయాలని కోరుతున్నాంఈ పత్రిక సమావేశంలో టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, చెరుకు ప్రభాకర్ రెడ్డి,అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, బేతి, చంద్రయ్య, అబ్బ శ్రీనివాస్ రెడ్డి, ముసుగుల అనిల్ రెడ్డి, మామిడి తిరుపతి, హరిప్రసాద్, బొడ్డు రమేష్, శశాంక్, మార్కు నరేష్, మహేందర్, కమలాకర్, శ్రీనివాస్ ,తిరుమల్ రవి, చంద్రశేఖర్, తిరుపతి, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి డే వేడుకలను ఘనంగా నిర్వహించాలి...లేకుంటే బహిష్కరిస్తాం.




గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.సింగరేణి ఆవిరావే దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేకుంటే వేడుకలను గుర్తింపు సంఘం ఏఐటియుసి బహిష్కరిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గత ఇరవై సంవత్సరాలుగా డిసెంబర్ 23 న ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఆవిరావే దినోత్సవ వేడుకలను, కుదించెవిధంగా నిధులు విడుదల చేస్తూ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందని, దీన్ని గుర్తింపు సంఘం ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. సింగరేణి ఆవిరావే దినోత్సవం రోజున జరిగే వేడుకలకు కార్మికులు మరియు వారి కుటుంబాలు, ప్రదర్శన లు ఇచ్చే కళాకారులు ఎంతో సంతోషంగా ఆనందంగా ఈ వేడుకల్లో పాల్గొంటారని, వేడుకలను కుదించేవిధంగా వాటి నిర్వహణ కోసం 30 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చుల కోసం అతి తక్కువ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. యాజమాన్యం ఆవిరావే దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 23 న జరిగే వేడుకలకు అధికంగా నిధులు విడుదల చేసి ఘనంగా జరుపాలని ఆయన డిమాండ్ చేశారు, లేకుంటే గుర్తింపు సంఘం ఏఐటియుసి ఈ వేడుకలను బహిష్కరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు కన్నం లక్ష్మి నారాయణ, బుర్ర భాస్కర్, ఆకుల సురేష్, పడాల కనకరాజు, జనగామ జగదీశ్వర్, సిరిసిల్ల మల్లేష్, తాని రాజబాబు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాజ్ పేట్ సర్పంచ్ వడ్ల సుజాత నరసింహచారిని సన్మానించిన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని మహారాజ్ పేట్ గ్రామ సర్పంచ్ గా బిజెపి బలపరిచిన అభ్యర్థి వడ్ల సుజాత నరసింహచారి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం నూతన సర్పంచ్ నివాసానికి వెళ్లి సర్పంచ్ దంపతులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతువేదికలు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, వీధి దీపాలు, రోడ్లు, పారిశుధ్య సదుపాయాలు అన్నీ కేంద్రం ఇచ్చిన నిధులతోనే సాధ్యమయ్యాయని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్, మండల, మున్సిపల్ నాయకులు ఉన్నారు.



## సర్పంచ్ కి సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఇజ్జగిరి రాములు బారి మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి కరుణాకర్ శాలువాతో ఘనంగా సత్కరించారు, సర్పంచ్ ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ,ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు.

# బెతని ప్రార్థనా మందిరం హాలియా లో ఘనంగా సెమీ క్రిస్మస్ కార్యక్రమం



మన సాక్షి గొంతుక న్యూస్‌లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా మున్సిపాలిటీ సాయి ప్రతాప్ నగర్ లో బేతని ప్రార్థన మందిరం రెవ రెండ్ : దుబ్బా డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ఘనంగాక్రిస్మస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ముఖ్య ప్రసంగికులు రె.వ డాక్టర్ విజయ్ దార్ల – రె.వ డాక్టర్ ఎలిజబెత్ దార్ల ప్రేమ హస్తం మినిస్ట్రీ %డ% ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్టు హైదరాబాద్ వారు హాజరై సెమీ క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు గురించిన వాక్య పరిచర్య చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిషప్ : ఈ ఎస్ యోహాను నల్గొండ వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్: జాన్ మార్క్ క్రీస్తు సంఘం హాలియా, పాస్టర్: కందుల సామేలు కర్మేలు ప్రార్థన మందిరం మిర్యాలగూడ రోడ్డు హాలియా, పాస్టర్ నేలపట్ల కుర్నేలు హజార్ గూడెం, పాస్టర్ : కిన్నెర డేవిడ్ హాలియా, పాస్టర్: గిద్యోను సమృద్ధి జీవ ప్రార్థన మందిరం శ్రీరాంపురం పాస్టర్: చంద్రపాల్ (సంగీతం) కొత్తపల్లి, పాస్టర్ : ఇశ్రాయిల్ గుర్రంపూడ్, పాస్టర్: వెంకటేష్ సాయి ప్రతాప్ నగర్,పాస్టర్: డేవిడ్ (ముసంగి) హాలియా, బ్రదర్ దుబ్బా అబ్రహం (అనిల్) బేతనీ ప్రార్థన మందిరం సంఘ సభ్యులు బ్రదర్ సురభి రాంబాబు బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు, డాక్టర్ సూర్యనారాయణ,లింగారెడ్డి నక్కల హాలియా (ఇవాంజెలిస్టు) మన సాక్షి గొంతుక రిపోర్టర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం,అనేకసంఘాల పాస్టర్లు, పరిసర ప్రాంత పాస్టర్లు, సంఘస్తులు బెత్తని ప్రార్థన మందిరం సంఘస్తులు పాల్గొని క్రీస్తుని మహిమ పరిచారు.

### మోకిల తండా నూతన సర్పంచ్ శాంతమ్మ బాబు

# నాయక్ కు ఘన సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోనిమోకిలతండా నూతన సర్పంచ్ గా బిజెపి బలపరిచిన అభ్యర్థి శాంతమ్మ బాబు నాయక్ గ్రామపంచాయతీ ఎన్నికలలో 90 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం నూతన సర్పంచ్ నివాసానికి వెళ్లి ఘన సన్మానం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ మద్దతుతో గ్రామాల్లో గెలిచిన సర్పంచ్ లకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

# ఘనంగా సన్మానించిన ట్రూ ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ సభ్యులు



జగిత్యాల జిల్లా డిసెంబర్ 19 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి ( గంగాధర మధుసూదన్ )గొల్లపెల్లి మండల కేంద్రంలో శుక్రవారం ట్రూ ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సభ్యుడు ఎరవేణి రాహుల్ 10వ వార్డు సభ్యుడి గా ఘన విజయం సాధించిన సందర్భంగా యూత్ సభ్యులు రాహుల్ కు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సన్మానం చేశారు. ఎరవేణి రాహుల్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లో పొందుపరచిన హక్కుతో నేను ఈరోజు వార్డు సభ్యుడుగా పోటీ చేసే హక్కు కల్పించినారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.

గ్రామంలో ఎలాంటి సమస్య అయినా పరిష్కార దిశగా అడుగు వేస్తూ పెద్దల సలహాలతో నా తోటి మిత్రుల సలాలతో ముందుకు సాగుతాను అభివృద్ధికి తోడ్పడుతాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్, సరసాన్ని అనిల్ రెడ్డి,ఎనగందుల సాయి,ఎలగందుల గణేష్,నాగుల రాహుల్,ఎనగందుల లక్ష్మణ్, లక్ష్మీనారాయణ గౌతమ్ ప్రణయ్ అజిత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కి సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఇజ్జగిరి రాములు భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా, ఇజ్జగిరి కరుణాకర్,బత్తిని నాగరాజు,గౌరారం శ్రీనివాస్,ఇజ్జగిరి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు, సర్పంచ్ ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ,ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు.

# సిటీ కేబుల్ కెమెరా మెన్ శ్రీనివాస్ ను పరామర్శించిన ఏఐటియుసి నాయకులు.



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక.గోదావరిఖని సిటి కేబుల్ సీనియర్ కెమెరా మెన్ శ్రీనివాస్ కూతురు శ్రావ్య గత కొద్ది రోజుల క్రితం అకస్మాత్తుగా మరణం చెందిన విషయం తెలిసి శుక్రవారం సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు శ్రీనివాస్ ను పరామర్శించారు. చిన్న వయసులోనే శ్రీనివాస్ కూతురు శ్రావ్య మరణించడం బాధాకరమని, ఆమె మరణం పట్ల చింతిస్తూ సంతాపం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, అర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సయ్యద్ సోహేల్, గుర్రం ప్రభుదాస్, బలుసు రవి, బుర్ర భాస్కర్ తదితరులు ఉన్నారు.

# యేసుక్రీస్తు మార్గం అనుసరణీయం డాక్టర్ జయప్రకాశ్ గోపు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:లోక రక్షకుడు యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళి అనుసరిస్తే ప్రేమ,శాంతి ప్రపంచం నెలకొల్పబడుతుందని సోసైటీ ఆఫ్ క్రైస్ట్ జనరల్ సెక్రటరీ రెవ.డాక్టర్ జయప్రకాశ్ గోపు అన్నారు.శు క్రవారం జనగామ గెత్సేమనే ప్రార్థన మందిరం15వ వార్షికోత్సవం ఆయన మాట్లాడారు. సంఘకాపరి బ్రదర్ హనోకు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జయప్రకాశ్ మాట్లాడుతూ యేసుక్రీస్తు చేసిన బోధలో ప్రధానమైనది ప్రేమ అని,నిన్ను వలె నీ పోరుగువారిని ప్రేమించుమని బోధించారన్నారు.నేటి యాంత్రిక యుగంలో మానవ సంబందాలు కనమరుగౌతున్నాయని అన్నారు.ప్రపంచ మానవాళి రక్షణకై సిలువలో ప్రాణత్యాగం చేసిన యేసు గొప్పతనాన్ని మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగాలని జయప్రకాశ్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి.కృష్ణఇనుముల నర్సయ్య, కాగితాల రవి,కొమ్మురాజుల గణేష్,మెకానికల్ రవి,మేకల నరేష్,విజయకుమార్, బాలాజీ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ గా సెమిక్రిస్మస్ పండుగ కార్యక్రమం



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం తిమ్మాయ పాలెం లివింగ్ హెూప్ బంజార చర్చ్ వారు పాస్టర్ : జాటావత్ చందు నాయక్ – సలోమి బాయి ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా తిమ్మాయపాలెం లో ఉన్నా తండా ప్రజల వారికీ క్రిస్మస్ సువార్త ప్రకటించడం జరిగింది.అదేవిధంగా ఘనంగా సెమిక్రిస్మస్ నిర్వహించారు అనంతరం క్రిస్మస్ వీందు ఏర్పాటు చేయడం జరిగింది.పాస్టర్ జాటావత్ చందు నాయక్ సలోమి బాయి. అందరికి సెమిక్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమం లో సంఘస్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నార్లాపూర్ గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ కి సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 19 హైదరాబాద్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో నార్లాపూర్ జనరల్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ కి శనిగరపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానం చేసి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి దోహదపడే పథకాలు,పాలసీలు పేద ప్రజలకి అందేలా ఒక బీసీ నాయకునిగా తనకి వచ్చిన అవకాశాన్ని గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించే క్రమంలో మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు లింగమూర్తి, బొల్లె శ్యామ్, ఒనగోని రామకృష్ణ, ఒనగొని రాజు,పులి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దర్శనాల ప్రమీల రమేష్ సన్మానించిన :

# డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 19 హైదరాబాద్ భీమారం మండలం పోలంపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ గా దర్శనాల ప్రమీల రమేష్ 187 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ దర్శనాల ప్రమీల రమేష్ ను పోలంపల్లి గ్రామ పంచాయతీ లో గురువారం ఘనంగా శాలువాతో సన్మానించి ఆయన ఫోటో ఫ్రేమ్ ని ప్రెసెంటేషన్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ పోలంపల్లి గ్రామంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ గ్రామంలో ప్రతి కుటుంబంలో తమ్మునిగా కుటుంబ సభ్యునిగా వాళ్లతో కలిసి కష్టసుఖాల్లో పాలుపంచుకొం టున్న గొప్ప వ్యక్తి రమేష్ అని కొనియాడారు. గతంలో మూడుసార్లు గెలిచి ఇప్పుడు 4వ సారి కూడా గ్రామ ప్రజలు ఆశీర్వదం తో ఘన విజయం గా గెలవడం హర్షించదగ్గ విషయమని వారికి భీమారం మండల ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేశవేణి సత్యనారాయణ యాదవ్, చెవ్వ శివ యాదవ్, దాడి రాజబాబు యాదవ్,గాదె తిరుపతి యాదవ్,బోయిని శ్రీనివాస్ యాదవ్ తిరుపతి యాదవ్,జాగటి సమ్మయ్య యాదవ్,తదితరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు నెరవేరాయని శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో అన్నదానానికి చెక్కు అందజేసిన భక్తుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి హైదరాబాదుకు చెందిన ఓ అకల్ట్ కింగ్ అరిహంత్ రాజ్ అండ్ టీమ్ భక్తులు ఆరు నెల క్రితం వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం చేసి కోరికలు కోరుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం అకల్ట్ కింగ్ అరిహంత్ రాజ్ అండ్ టీమ్ సభ్యులు స్వామిని దర్శించుకుని అనంతరం మాట్లాడుతూ స్వామివారిని ఐదు కోరికలు కోరానని, అనుకున్న కోరికలు నెరవేరాయని పేర్కొన్నాడు. కోర్కెలు నెరవేరినందుకుగాను అన్నదానానికి వారు చెక్కు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, అర్చకుడు ప్రమోద్ వారిని స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

# ప్రజా సేవకురాలు శోభారాణి నీ సన్మానించిన పసుపులేటి వినోద్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 19 హైదరాబాద్ ప్రజా సేవకురాలు శోభారాణి ని శాలువాతో సత్కరించిన పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ పసుపులేటి వినోద్ ఉమ్మడి కడప జిల్లారాజంపేట నియోజకవర్గంప్రభుత్వ బిసి బాలికల హాస్టల్ నందు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి వీర పవన్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున శోభారాణి సేవలు గుర్తించి పసుపులేటి వినోద్ బుకేతో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు పసుపులేటి వినోద్ మాట్లాడుతూ శోభారాణి మేడం లాగే ఇంకా చాలా మంది ముందుకు వస్తే హాస్టల్ లో ఏ కొరత వుండదు చాలా క్రమశిక్షణ తో మేడం కి వచ్చిన జీతం కూడ హాస్టల్ వసతులు పెడుతు హాస్టల్ నడిపిస్తున్న ఏకైక సేవకురాలు శోభరాణి మేడం హాస్టల్ వర్డన్ గా వుండటం చాలా కష్టమైన పరిస్థితి లో కూడ ఈ మేడం గారు నిత్యం ప్రజాక్షేత్రం లో వుంటు పిల్లలు కి ఏవి అవసరం వచ్చిన కూడ ఒక అమ్మ లాగా వాళ్ళ అవసరాలు తీరుస్తూ ముందుకు సాగుతుంది ప్రిన్సిపాల్ జయలక్ష్మి మేడం కూడ మాకు సహకరిచారు అలాగే అదే స్కూల్లో టీచర్ గా చదవులు చెపుతున్న ప్రసాద్ మాట్లాడుతు స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య ఆనాడు రాజంపేట అభివృద్ధి బాటలో నడిచింది అంటే పసుపులేటి బ్రహ్మయ్య అని చెప్పచు అదే బాటలో వారి తనయుడు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి వీర పవన్ కుమార్ కూడ ఆ ప్రజాసేవలో నిమగ్నం అవుతారు అని రాజంపేట ప్రజలు కోరుకుంటున్నారు ప్రసాద్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు మరియు ప్రభుత్వ బాలికల బిసి హాస్టల్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి రంగాప్రసాద్ పసుపులేటి మహేంద్ర పసుపులేటి నాగేంద్ర పసుపులేటి సుబ్రమణ్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పి.ఎల్.ఆర్ బోనస్ చెల్లింపులో వివక్షత ఉండరాదు.



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక. గోదావరిఖని మైన్స్ ఏరియా. సుదీర్ఘకాలం సింగరేణి లో సేవలు అందించి వివిధ కారణాలతో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు 2024–25 కు సంబంధించిన పి ఎల్ ఆర్ అనగా దీపావళి బోనస్ ను కంపెనీ కేటాయించిన క్వార్టర్ ఖాళీ చేస్తేనే ఇస్తామని సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడం సమంజసం కాదని, క్వార్టర్ ఖాళీ చేయని రిటైర్డ్ ఉద్యోగులకు పీనల్ రెంట్ వసూలు చేసిన తరువాతనే గ్రాట్యుటీ చెల్లించే ఆనవాయితీ కొనసాగుతుంది.. 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించిన దీపావళి ( పి ఎల్ ఆర్ ) బోనస్ ను ఈనెల 24న 1.4.2025 నుంచి 17.10.2025 మధ్యకాలంలో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు కంపెనీ కేటాయించిన క్వార్డర్ ఖాళీ చేస్తేనే ఈ పి ఎల్ ఆర్ బోనస్ వారి ఖాతాలో జమ అవుతుందని ఉత్తర్వుల్లో సింగరేణి యాజమాన్యం పేర్కొనడం, విశ్రాంత ఉద్యోగుల పట్ల ఎన్నడు లేని విధంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదు. కాబట్టి ఈ పి ఎల్ ఆర్ ను చెల్లించే విషయంలో రిటైర్డ్ ఉద్యోగి క్వాటర్ ఖాళీ చేస్తేనే బోనస్ ఇస్తామని చెప్పడం విశ్రాంత ఉద్యోగులను అవమానపరచడమైనది భావిస్తున్నామని, బోనస్ అనేది ఉద్యోగి పని ఆధారిత, హాజరు ఆధారిత పై చెల్లింపు జరుగుతుంది. ఇలాంటి లేనిపోని నిబంధనలను పెట్టి విశ్రాంత కార్మికుల మనోభావాలతోని ఆడుకోవద్దని వారికి రావలసిన పి ఎల్ ఆర్ బోనస్ ను ఈనెల 24న అందరితో పాటు వారి ఖాతాలో జమ చేయాలని కోరుతున్నామని,భవిష్యత్తులో ఈలాంటి ఆందోళన పూర్వక నిర్ణయాలు తీసుకోరాదని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,తెలిపారు

## ఇక యూరియా కష్టాలకు చెక్.. ఇక ఇంటి నుంచి బుకింగ్ చేసుకోవచ్చు



గంగారం డిసెంబర్ 19 ( మన సాక్షి గొంతుక )తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా కష్టాలను చూసి గుడ్ న్యూస్ చెప్పిందని గంగారం ఏవో వేణు యాదవ్ అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం గంటల తరబడి లైన్‌లలో నిల్చునే అవసరం లేకుండా, ఇంటి నుంచే బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తుంది. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రాష్ట్రంలో ఈ రబీ సీజన్ నుంచి యూరియా పంపిణీన/ అమ్మకాలను సులభతరం చేసేందుకు రైతుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టుయూరియా పంపిణీని సులభతరం చేసేందుకు రైతుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఈ యాప్ ద్వారా... రైతులు యూరియా బస్తాల కోసం క్యూ లైన్‌లలో గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, తమకు నచ్చిన డీలర్ నుండి ఇంటి నుండే యూరియాను బుక్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో యూరియా కోసం ఏర్పడిన గందరగోళ పరిస్థితులను నివారించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని ఎవరికైనా ఇబ్బందిగా ఉంటే సంబంధిత ఏఈఓ ల దగ్గరికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోవాల్సిందిగా తెలిపారు.



## గుడి నిర్మాణానికి విరాళం అందజేత..

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శ్రీ ఆముదాల యాకమ్మ కీర్తిశేషులు ఆముదాల హనుమారెడ్డి దంపతుల కుమారులు శ్రీ ఆముదాల మల్లారెడ్డి,ఆముదాల భూపాల్ రెడ్డి,ఆముదాల ఇంద్రారెడ్డి, శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి, దేవాలయము ,ద్వారము ముందు ధ్వజస్తంభంవద్ద పంచముఖ హనుమాన్ విగ్రహం (క ృష? శిల రాయితో చేయబడిన) విరాళముగా ఇవ్వనైనది. దీనికిగాను సుమారుగా 65000 అరవై ఐదు వేల రూపాయలు విరాళముగా ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, మారోజు సత్యనారాయణ, నాచగోని సిద్దేశ్వర సుంకే కనకయ్య, కుడికాల రవి, పైసా నాగరాజు, నర్మట చంద్రమౌళి, ఆముదాల మోహన్ రెడ్డి, నాచగోని జయరాములు, నర్మెట రాములు, వేములవాడ నరేష్ ,జయ రాములు, సుంకరి రవి, ఆముదాల హరీష్ రెడ్డి, ఆముదాల అమరేందర్ రెడ్డి, ఆముదాల శ్రీనివాస్ రెడ్డి ,ఆముదాల రితన్యా రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడిగా మల్గ సంపత్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడిగా మల్గా సంపత్ ను ఏకగ్రీవంగా సెంట్రింగ్ యూనియన్ సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జంజాల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా కుకుడాల ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా పిట్టల నరేష్, కోశాధికారిగా మాడిచెట్టు రఘు, ఆర్గనైజర్ గా కొన్నే నరేందర్ లను ఎన్నుకోవడంజరిగింది. సలహాదారులుగా మహేందర్ ,నర్సింలు ,నవీన్, కర్ణాకర్ ,నరేందర్ ,నాగరాజు, రవీందర్ ,లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం నుంచి ఈ పదవులు ఈ బాధ్యతలు, అప్పగించిన సంఘం నాయకులకు, మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎద్దు నాగయ్య ,ఎద్దు హరీష్, తదితరులు పాల్గొన్నారు

## వేర్వేరు పార్టీల నుంచి సర్పంచులుగా ఎన్నికైన అన్నచెల్లెళ్లు



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో ఒకే కుటుంబానికి చెందిన అన్నచెల్లెళ్లు సర్పంచులుగా ఎన్నికై అరుదైన ఘనత సాధించారు.మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామం నుంచి చేపంగి ప్రవీణ్ (కాంగ్రెస్ మద్దతు) సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆయన సోదరి జెన్నపల్లి పద్మ మాణిక్యమ్మగూడ గ్రామంలో (బీఆర్ఎస్ మద్దతు) సర్పంచ్‌గా గెలుపొందారు.పార్టీలు వేరైనా,అన్నచెల్లెళ్లు ఇద్దరూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.రాజకీయ భేదాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధే లక్ష్యంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అభినందనలు తెలియజేశారు

## ఇక యూరియా కష్టాలకు చెక్.. ఇక ఇంటి నుంచి బుకింగ్ చేసుకోవచ్చు



గంగారం డిసెంబర్ 19 ( మన సాక్షి గొంతుక )తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా కష్టాలను చూసి గుడ్ న్యూస్ చెప్పిందని గంగారం ఏవో వేణు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం గంటల తరబడి లైన్‌లలో నిల్చునే అవసరం లేకుండా, ఇంటి నుంచే బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తుంది. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రాష్ట్రంలో ఈ రబీ సీజన్ నుంచి యూరియా పంపిణీన/ అమ్మకాలను సులభతరం చేసేందుకు రైతుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టుయూరియా పంపిణీని సులభతరం చేసేందుకు రైతుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఈ యాప్ ద్వారా... రైతులు యూరియా బస్తాల కోసం క్యూ లైన్‌లలో గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, తమకు నచ్చిన డీలర్ నుండి ఇంటి నుండే యూరియాను బుక్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో యూరియా కోసం ఏర్పడిన గందరగోళ పరిస్థితులను నివారించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని ఎవరికైనా ఇబ్బందిగా ఉంటే సంబంధిత ఏఈఓ ల దగ్గరికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోవాల్సిందిగా తెలిపారు.



## పత్తిపాక గ్రామ ఉపసర్పంచ్‌గా తుడుం రాజు ఎన్నిక

మనస్సాక్షి గొంతుక న్యూస్ / శాయంపేట (డిసెంబర్20) :పత్తిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా నాల్గవ వార్డు సభ్యుడు తుడుం రాజును ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు పోతుగంటి ప్రమీల, గజ్జి రాజు, గజ్జి రమేష్, అంకేశ్వరపు సాయిలక్ష్మి, కొడిమాల మహేందర్, తుడుం స్రవంతి పాల్గొన్నారు.ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా తుడుం రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఉపసర్పంచ్ బాధ్యతలు అప్పగించిన వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్‌తో సమన్వయంతో పనిచేస్తూ ప్రతి వార్డు సమస్యను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు.